రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 207 ఆదివారం 03-08-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు.. రూ.10 లక్షల జరిమానా



**బెంగళూరు :** ఇంట్లో పని మనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ 34 ఏళ్ల ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం ఈ శిక్ష ఖరారు చేసింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే .. రేవణ్ణను శుక్రవారం దోషిగా తేల్చగా, తాజాగా శనివారం ఈ శిక్షతోపాటు రూ.10 లక్షల జరిమానా ప్రకటించారు. అంతకు ముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని

మిగితా 2లో

## మంత్రి సురేఖాకు నాంపల్లి కోర్టు షాక్.. కేసు నమోదు చేయాలని ఆదేశం



**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖా నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కెటిఆర్ తరుపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి.. మంత్రికి నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని.. అక్కినేని నాగచైతన్య-సమంత విడిపోవడానికి కెటిఆరే కారణం అంటూ సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

## ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్



పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం అని, ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణలకు దిశానిర్ధేశం చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని నివాసంలో కెసిఆర్ పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు.

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం

**ఢిల్లీ :** స్వాతంత్ర్య సాధన కోసమే కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆంగ్లేయులను దేశం నుంచి పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ప్రశంసించారు. ఢిల్లీలోజరుగుతున్న కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రెండు చెంప దెబ్బలు కొట్టయినా వక్ర మార్గంలో ఉన్న నేతలను దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోందని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్, జెడి, బిజెపి, ఆర్‌జెడి, టిఎంసి, డిఎంకె, అన్నాడిఎంకెతో ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తరువాతే వచ్చాయని తెలియజేశారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో ఓడితే ఇంట్లో కూర్చుంటాయని, ఎన్నికల్లో ఓడినా, గెలిచినా ప్రజల మధ్యే ఉన్న పార్టీ కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు.



- మోదీని తప్పించాలని గతంలో వాజపేయి, ఇప్పుడు మోహన్ భాగవత్ ప్రయత్నించారు కానీ: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని భాగవత్ చెప్పారు కానీ మోదీ సిద్ధంగా లేరన్న ముఖ్యమంత్రి
- మోదీకికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడుతారని వ్యాఖ్య
- బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తామన్న రేవంత్ రెడ్డి

సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శలు చేస్తున్నారని, 140 ఏళ్ల క్రితమే ప్రజల స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ కదం తొక్కిందన్నారు. ఆంగ్లేయులను ఓడించి దేశ స్వాతంత్ర్యానికి కాంగ్రెస్ కృషి చేసిందని తెలియజేశారు. దేశం నుంచి తీవ్రవాదులను పారద్రోలేందుకు దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కృషి చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశం కోసం మహాత్మా గాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అమరులయ్యారని ప్రశంసించారు. యుపిఎ 1 సమయంలో సోనియా గాంధీని ప్రధాని కావాలని అందరూ కోరారని, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారన్నారు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి

మిగితా 2లో



# మూడో స్థానానికి భారత్ పరుగులు

- బలమైన ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భావం
- స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి నడుం బిగించాలి అన్ని రాజకీయ
- పార్టీలు విభేదాలను విస్మరించి సహకరించాలి భారత్‌ది డెడ్
- ఎకానమీ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ విసుర్లు

**వారణాసి :** దేశ ప్రజానీకం స్వదేశీ స్ఫూర్తిని అవలంభించాలి. స్థానిక ఉత్పత్తుల కొనుగోళ్లతో వాటికి మద్దతు ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. తమ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసికి శనివారం వచ్చిన ప్రధాని ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో ఆర్థిక అనిశ్చితి, సంక్షోభం ఉన్న దశలో స్థానిక ఉత్పత్తులకు పెద్ద పీట వేయడం మన బాధ్యత , ఇదే దేశానికి నిజమైన సేవ అవుతుందని పిలుపు నిచ్చారు. అమెరికా అధ్యక్షులు భారత్ ఓ డెడ్ ఎకానమీ అని వ్యాఖ్యానించడం, పాతిక శాతం సుంకాల విధింపును మోడీ పరోక్షంగా ప్రస్తావించారు. స్వదేశీకి ప్రాధాన్యతతో ట్రంప్ సుంకాలకు తగు జవాబు ఇవ్వవచ్చునని తెలిపారు. ఆర్థిక పురోగతి అనేది పలు కీలక విషయాలపై ఆధార పడి ఉంటుంది. మనం మన స్థానిక తయారీ ఉత్పత్తులను ఆదరిం చడం ద్వారా మనకు మనమే ఆదరణీయ స్థానంలో నిలబెట్టుకున్న వారిమి అవుతామని

మిగితా 2లో



## హస్తిన యాత్రలో అర్థశతకం

**హైదరాబాద్:** ఢిల్లీ యాత్రల్లో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ పూర్తి చే శారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలో వచ్చిన 20 నెలల్లో 50 సార్లు ఢిల్లీకి పోయిన రే వంత్ రెడ్డితో రాష్ట్రానికి పైసా ప్రయోజనం కలగలేదని చెప్పారు. ఢిల్లీ బాసుల కాళ్ల ద గ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పె ట్టారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫై ల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రా ష్ట్రా న్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి టూరిస్ట్ సిఎంగా దేశ చరిత్రలో మిగిలిపోతారని చె ప్పా రు. ఫ్లైట్ టికెట్‌లు బుక్ చేసుకోవడం, ఢిల్లీ కి అప్ అండ్ డౌన్ చేయడం, వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో ఊపుకుంటూ రావ డం అనే మూడు పనులను సిఎం అయినప్పటి నుంచి రేవంత్ రెడ్డి పట్టుదల తో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలించే ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీకి విహార యాత్రలు చేసే

మిగితా 2లో

# పెట్రేగిపోతున్న సెటిల్‌మెంట్ జులుం..



## బలవంతపు తీర్పులు



- తెల్ల కాగితం పై భార్య భర్తల సంతకాలు
- సంతకాలు పెట్టకనే తీర్పు వినిపించడం
- తీర్పువిన్నాక ఇష్టం లేకున్నా.. సచ్చినట్లు వినాల్సిందే అంటూ హుకుమ్
- బాధితుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుండానే ఏకపక్షం సెటిల్మెంట్, సంతకం చేసాక, తీర్పు వచ్చాక, గుండెలు బాదు కుంటూ అవమానభారంతో రోదిస్తున్న బాధిత కుటుంబాలు

2



## ఇండోనేషియాలో లెవోటోబి లకీ లకీ జ్వాలా విస్ఫోటనం

**ఇండోనేషియా :** ఇండోనేషియాలో అత్యంత చురుకైన అగ్ని పర్వతాలలో ఒకటైన మౌంట్ టెవోటోబి లకీ లకీ వరుసగా రెండో రోజు కూడా బద్ధలైంది. శనివారం తెల్లవారుజామున అగ్ని పర్వత పదార్థాలు, బూడిద ఆకాశంలోకి 18 కిమీ. వరకు వ్యాపించింది. అంతేకాదు అనేక గ్రామాలు శిథిలాలతో నిండిపోయాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. ఇండోనేషియా భూగర్భ శాస్త్ర సంస్థ పర్వత వాలుల నుండి ఐదు కిలోమీటర్ల మేరకు లావా ప్రవహిస్తున్న విషయాన్ని నమోదు చేసింది. డ్రోన్ల ద్వారా శిలాద్రవాన్ని(మాగ్మా), దాని కదలికను రికార్డు చేశారు. అంతేకాదు భూకంప మానిటర్లలో ప్రకంపనలు కూడా నమోదయ్యాయి. మారుమూల ద్వీపం ఫ్లోర్స్‌లోని 1584 మీటర్ల ఎత్తు ఉన్న అగ్నిపర్వతం

మిగితా 2లో

# మోడీతో రాజ్యాంగానికి ప్రమాదం

తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోడీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు.
దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# మూడో స్థానానికి భారత్ పరుగులు

ప్రధాని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తన సొంత ఆర్థిక ప్రాధాన్యతల పట్ల అత్యంత జాగరూకతతో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారుతున్న మన దేశం ఇప్పుడు మరింత బాధ్యతాయుతంగా స్పందించాల్సి ఉంటుందని చెప్పారు. అమెరికా నుంచి పాతిక శాతం సుంకాల విధింపు నేపథ్యంలో ప్రధాని మోడీ వారణాసి నుంచే మరోసారి స్వదేశీ నినాదాన్ని బలోపేతం చేశారు. తమ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలు ఖరారు చేసుకుని ఉన్నామని , రైతులు, చిన్న పరిశ్రమలు యువతకు ఉద్యోగ ఉపాధి కల్పన ఈ క్రమంలో కీలకం అని తెలిపారు. లక్ష్యాల సాధనలో ప్రభుత్వం చేయాల్సినదంతా చేస్తోంది. అయితే పౌరులకు కూడా ఈ క్రమంలో వారి వారి బాధ్యతలు ఉంటాయని వివరించారు. మన ఆర్థిక పురోగతి వేగవంతానికి జాతీయ స్థాయిలో స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహ ఉద్యమం రూపొందాల్సిందే అని స్పష్టం చేశారు. ఇది కేవలం మోడీ మాటనే అనుకోవద్దు, ప్రతి పౌరుడు విధిగా దీనిని ఆచరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి నేత కూడా తమ శషభిషలను పక్కకు నెట్టి జాతీయ ప్రయోజనాల దిశలో కలిసికట్టుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.దేశంలోని వ్యాపార వర్గాలు, ప్రతి దుకాణదారు విధిగా స్వదేశీ సరుకునే విక్రయిస్తామని ప్రతిన వహించాలని కోరారు. ప్రపంచ ఆర్థిక ప్రమాద ఘంటికల నేపథ్యంలో ఈ విధమైన నిర్ణయం మనకు సరికొత్త మలుపుగా మారుతుందని తెలిపారు. వినియోగదారుడు విచక్షణాయుత రీతిలో వ్యవహరించాలి. ఏదైనా కొనేముందు ఆ వస్తువు భారతీయుడి తయారీనా అనేది తేల్చుకోవాల్సి ఉంది. మన ప్రజల చెమటతో రూపొందిందేనా అని పరిశీలించుకోవాలి, భారతీయ నైపుణ్యత ఇమిడి ఉందా? అనేది తేల్చుకుని మనం లోకల్ నినాద మంత్రం పాటించాల్సి ఉందన్నారు. ఇప్పుడు పెండ్లిళ్లు పండుగల సీజన్ ఆరంభమైంది. ఈ దశలో సాగే అత్యధిక కొనుగోళ్లు దేశీయ ఉత్పత్తుల కోణంలోనే సాగాల్సి ఉందన్నారు. మన ప్రతి పైసా మనకు చెందితేనే మనం ఆర్థికంగా బలోపేతం అవుతామన్నారు.

**సిందూర్ మహాదేవుడికి అంకితం**

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వారణాసి సభలో ఆపరేషన్ సిందూర్ విషయాన్ని ప్రస్తావించారు. శివుడి రుద్రరూప తాండవం ఈ చర్యకు స్ఫూర్తి అన్నారు. . భారతదేశంపై దాడికి సాహసించే వారిని సహించేది లేదని, వారు పాతాళ లోకంలో దాక్కున్నా వదిలేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ దేశ బలాన్ని ప్రపంచానికి చాటింది.
ఈ వీరోచిత సైనిక చర్యను ఇక్కడి మహాదేవుడికి జాతి తరఫున తాను అంకితం చేస్తున్నానని ప్రకటించారు. తమ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి పర్యటనకు వచ్చిన దశలో ఏర్పాటయిన బహిరంగ సభలో మాట్లాడారు. సైనికుల సాహస చర్యను ప్రతిపక్షాలు కించపరుస్తున్నాయి, కాంగ్రెస్ పార్టీ అనేక సార్లు మన సైనిక బలగాల ధైర్యాన్ని, త్యాగాలను అవమానిస్తూ వచ్చింది. ఈ తంతుతోనే సాగుతోందని విమర్శించారు. పాకిస్థాన్ లోపలికి వెళ్లి మనం ఉగ్ర స్థావరాలను దెబ్బతీయడం ప్రతిపక్షాలకు కంటగింపు అయిందని మండిపడ్డారు. జాతి విజయాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. వారణాసికి వచ్చిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ హస్తకళలతో రూపొందిన అత్యంత ప్రామాణికమైన మూడు శివలింగాలను కానుకగా అందించారు. స్థానిక హస్తకళాకారులు ఈ ప్రతిమలను రూపొందించారని ఆయన వెల్లడించారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు.. రూ.10 లక్షల జరిమానా

మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో బిగ్గరగా ఏడ్చాడు. తానేమీ తప్పు చేయలేదని, తాను రాజకీయాల్లో వేగంగా ఎదగడమే తాను చేసిన తప్పని సమర్థించుకున్నాడు. తాను బీఇ మెకానికల్ విద్యార్థినని, ఎప్పుడూ మెరిట్‌పై ప్యాసయ్యే వాడినని కోర్టుకు చెప్పుకున్నాడు. “అనేకమంది మహిళలపై తాను అత్యాచారం చేశానని వారు చెబుతున్నారు. ఆ మహిళలకు సంబంధించి ఎవరూ ముందుకు వచ్చి తమకు తాము ఫిర్యాదు చేయలేదు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆరు రోజులు ముందుగా వారు వచ్చారు. ప్రాసిక్యూషన్ వైపు వారిని తమ ప్రయోజనం కోసం ముందుకు తీసుకొచ్చి వారిచే ఫిర్యాదు చేయించారు” అని రేవణ్ణ కోర్టు ముందు వివరించాడు. ఈ కేసులో బాధితురాలు తన భర్తతోసహా ఎవరికీ ఫిర్యాదు చేయలేదు. కొన్ని వీడియోలు వైరల్ కావడంతో ఆమె ఫిర్యాదు చేసింది. ” అని ఆరోపించాడు. కోర్టు తీర్పును తాను శిరసావహిస్తానని చెప్పాడు. “ నాకు కుటుంబం ఉంది. ఇప్పటికి ఆరు నెలలుగా నా తల్లిని , తండ్రిని చూడలేదు. దయచేసి నాకు తక్కువ శిక్ష విధించండి. ” అని కోర్టును వేడుకున్నాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తరువాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరం వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగర్‌కు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వల్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో 378(2) కె, 376(2)(ఎన్) 354ఎ,354 బి, 354 సి, తదితర వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. 2024 సెప్టెంబర్‌లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్ ) ఈ కేసు దర్యాప్తుపై 113 సాక్షాలతో 1632 పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. దీంతో మొత్తం నాలుగు వేర్వేరు అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసుల విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా, తాజాగా శిక్ష ఖరారైంది. మాజీ ప్రధాని, జెడి(ఎస్)సంస్థాగత అధినేత హెచ్‌డి దేవెగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణ. వీడియోలు అమర్చిన పెన్‌డ్రైవ్స్ రేవణ్ణ అత్యాచార సంఘటనలను బయటపెట్టాయి. ఈ కేసుకు సంబంధించి జర్మనీ నుంచి రేవణ్ణ బెంగళూరుకు గత ఏడాది మార్చి 31న చేరుకోగానే సిట్ అరెస్టు చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి ఎంపీగా ఆయన గెలుపొందలేక పోయాడు.

# హస్తిన యాత్రలో అర్ధశతకం

టూరిస్ట్ సిఎం అవసరం లే దరి అ న్నారు. ముగ్గురు యజమానుల ముద్దుల బానిస అయిన రేవంత్ రెడ్డి తన మొదటి బాస్ రాహుల్ గాంధీకి నోట్ల కట్టల మూటలు మోస్తూ పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. రెండో యజమాని మోడీ కి సన్నిహితులైన వ్యాపారవేత్తలకు తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కేసుల నుంచి తప్పించుకుంటున్నారని, ఇక మన అన్నదాతల కడుపు కొట్టి తెలంగాణ జల సంపదను తన మూడో యజమాని చంద్రబాబుకు దోచి పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సోయి లేని రేవంత్ రెడ్డి బానిస మనస్తత్వంతో త్యాగాల పునాదులపై పురుడు పోసుకున్న తెలంగాణ నిలువు దోపిడికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలి**

ఢిల్లీ యాత్రలతో రాష్ట్రానికి సాధించింది ఏమిటో దమ్ముంటే రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. 50 సార్లు ఢిల్లీ బాసుల గుమ్మం తొక్కిన రేవంత్ రెడ్డి, ఒక్క కొత్త ప్రాజెక్టుకు అనుమతులు కానీ, అదనంగా కేంద్రం నుంచి నిధులు తేవడం లేదంటే రాష్ట్రం కోసం ఓ ప్యాకేజీ అయినా సాధించారా..? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించే బనకచర్లతో మన వ్యవసాయ రంగం పెను సంక్షోభంలోకి కూరుకుపోతుందని యావత్ తెలంగాణ తల్లిడిల్లుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం గురువు చంద్రబాబుకు వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడంతో సాగునీళ్లు రాక రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే సిఎంకు సోయి లేదని మండిపడ్డారు. పండించిన పంటలకు మార్కెట్‌లోమద్దతు ధర లేక, పొలాల్లో చల్లడానికి యూరియా దొరక్క అన్నదాతలు అరిగోస పడుతుంటే రేవంత్ మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు, విందు రాజకీయాలతో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదని, జాబ్ క్యాలెండర్ల జాడ లేదని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు.. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు.. గురుకులాల గోడు పట్టదు గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు ఆగడం లేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నారు. దిగుతున్నారని విమర్శించారు. 50 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టిన రేవంత్ రెడ్డి, తెలంగాణకు తెచ్చింది ఏమీ లేదని, శుష్కప్రియాలు..శూన్య హస్తాలే అని కెటిఆర్ పేర్కొన్నారు.

# పెట్రేగిపోతున్న సెటిల్ మెంట్ జులుం..

**“బార్యా భర్తల విడాకులు, భూతాగాదాలు, కుటుంబాల తగాదాలు, ఇంకేదైనా సరే బాధిత బాద్యుల దగ్గరకు రాబందువుల్లా సెటిల్మెంట్ బ్యాచ్‌లు వాలిపోతున్నాయి,అన్యం పుణ్యం తెలువని అమాయక జనాల, చిన్న చిన్న అభిప్రాయబేధాలు తగాదాలను గోరంతలు కొండంతలు చేస్తున్నారు,పంచాయతీకి కారణమైన ఇరుకుటుంబాల కు చేరువు అవుతూ నమ్మబాలుకుతున్నారు.. ఒక బ్యాచ్ ఒకప్రక్కన, ఇంకో బ్యాచ్ ఇంకోప్రక్కన నిలబడి అంతా తానై నడిపించినట్లు గా భరోసా ఇస్తున్నారు. పాపం వాళ్ళని గండం నుండి గట్టు ఎక్కిస్తున్నట్లు బ్రమల్లో పెట్టేస్తున్నారు. తర్వాత ఇరుపక్కలు అలిసి పోయాక పంచాయితీకి డేట్ ఫిక్స్ చేస్తున్నారు, ఇరుపక్కల చెరో ఇద్దరు పెద్ద మనుషులను కోరుకుంటున్నారు. తీర్పు కోసం ఓ గోడ లేదా చెట్టు చాటుకు వెళ్తున్నారు, పంచాయితీని వేడెక్కించి మసాలా దట్టించి దాడులు చేపించి, ఉసిగొలిపి కేసులు పెట్టించి, డి అంటే డి అనే పెద్దమనుషులు అదేం మాయో!కాని కొల్యూడ్ అవుతున్నారు. గుండెలు పగిలే తీర్పును తెల్ల కాగితం పై రాసేస్తున్నారు. భార్య భర్తల సంతకాలు చేశాకనే తీర్పులు వినిపిస్తున్నారు.విడిపోవడానికి సంసిద్ధమైన భార్యభర్తలు, వారి తల్లి దండ్రుల అభిప్రాయాలు, సాధ్యా సాధ్యాలతో అవసరం లేకుండ ఏకపక్షం తీర్మాణాలు చేస్తున్నారు, తీర్పు విన్నాక అప్పటి వరకు ఆత్మీయులు అనుకున్న పెద్ద మనిషి ప్రత్యర్థికి పూర్తి స్థాయిలో సహకరించిన విశ్వరూపాన్ని జీర్ణించుకోలేక కుటుంబాలు కూలి పోతున్నాయి, తప్పు చేసిన వారి పరివర్తన కోసం పనిచేసే తీర్పులు కాస్త, జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లోను, జిల్లా కేంద్రంలోనూ జనంలో వైషమ్యాలు, కక్షలు, కా ర్పణ్యాలును సృష్టిస్తూ అగ్గి రాజేస్తున్నాయి.. అలాంటి సంఘటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘటన పై ఇన్వెస్టిగేటివ్ కథనం...”**

**తొలి సమయం, మహబూబాబాద్ జులై 2:** జిల్లా కేంద్రంలోని ఇదేమండలానికి చెందిన ఓ గ్రామానికి చెందిన,పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదివింది, అదేవిదంగా జిల్లా కేంద్రం లోని ఓ అబ్బాయితో అండర్ స్టాండింగ్ కొచ్చింది,పెద్దల సమక్షంలో నే పెళ్లి అయ్యింది, ఇద్దరు కలిసి హైదరాబాద్ బాద్ లో కాపురం మొదలు పెట్టారు. పట్టుమని 2ఏళ్ళు కాపురం చేయకుండానే వారి ఇద్దరి మధ్యలో ఓ అక్రమ లేడి ఎంట్రీ ఇచ్చింది.
ఆమెతో అబ్బాయికి అక్రమ సంబంధం ఉన్నట్లు గా అనుమానం పెంచుకున్న అమ్మాయి వ్యూహాత్మాకంగా సెల్ ద్వారా రికార్డింగ్ లు డిజిటల్ ట్రాంజెక్షన్స్ బందించి, అబ్బాయి పై దండోరా ప్రకటన చేసింది చిలికి చిలికి వానయ్యింది..
అమ్మాయికి అడ్డంగా దొరికిపోయిన అబ్బాయిని ఆడుకున్న తీరు కూడా ఎవ్వరికైనా ఔరా!అనిపించక మానదు అనే అభిప్రాయాలు ఉన్నాయి.
ఎంకి పెళ్లి ముత్తి సావుకు వచ్చినట్లు, హైదరాబాద్ లో ముదిరిన భార్య భర్తలు లొల్లి కాస్త మానుకోట లో నివసిస్తున్న అబ్బాయి తల్లి దండ్రల చావు కొచ్చింది.మొత్తం అబ్బాయి తల్లి దండ్రుల మెడకు సుట్టుకుంది,అబ్బాయి తల్లి దండ్రులు కట్టుకున్న ఇంట్లో అమ్మాయి తిష్ట వేసింది. బ్రతుకు జీవుడా అంటూ వేరే ఊరిలో వాళ్ళ బంధువుల సమీపంలో తల దాచుకుంటున్నారు.
ఇల్లు వాకిలి ఒదిలిన తల్లి దండ్రులను నష్టపరిహారం కోసం టార్గెట్ చేసిన అమ్మాయి వేరే వూళ్ళో ఉన్న తల్లి దండ్రులు దగ్గరికి పోయింది. అడబిడ్డ పై చేసిన దాడులు చేసింది, అమ్మాయి పై కేసులు కూడా అయినట్టు సమాచారం,

**అమ్మాయికి సపోర్ట్ గా నిలిచిన పెద్ద మనుషులు..**

అబ్బాయి ఎంత అయినా ఇచ్చి వొదులు కుంటాను అని అబ్బాయి మాట్లాడి నట్లు, పెద్ద మనుషులతో అబ్బాయి ఒప్పు కున్నట్లు, పెద్ద మనుషులు 80లక్షలనుండి ఆఖరికి 30లక్షలకు ఒప్పుకున్నట్లు, ఓపెద్ద మనిషి నోటా పోలీస్ అధికారికి వినిపించినట్లు పెద్ద మనుషులే స్టోరీకి మసాలా దట్టించినట్లు వినికిడిగా తెలుస్తోంది.. సహనం కోల్పోయిన అమ్మాయి అబ్బాయి కుటుంబ సభ్యులకపై దాడులకు తెగ బడ్డది అయితే అమ్మాయి పై కేసులు అయ్యాయి అనేది తెలుస్తోంది, ఆగుస్టు 1శుక్రవారం రోజున ఇరువర్గాలు 4గురు పెద్ద మనుషులను కోరుకున్నారు తెల్లకాగీతం పై అమ్మాయి అబ్బాయి, సంతకాలు తీసుకున్నారు, ఇరుపెద్దమనుషులు భలే గమ్మత్తుగా మాట్లాడారు. అమ్మాయికి నష్టపరిహారంగా 20లక్షలు తీర్మానం చేసారు. 5లక్షలు 5రోజుల గ్యాబ్ తో ఖర్చులకు డబ్బుల రూపం లో ఇవ్వాలి అని తీర్పు కాగితం రాసారు.. సంతకాలు చేసాకనే తీర్పు చదువుతాం అన్నారు. నమ్మిన అబ్బయి సంతకం చేసారు. తీర్పు చదివాక అబ్బయి తల్లి దండ్రులు షాక్ గురి అయ్యారు..
అబ్బాయి తరుపున ఉన్న పెద్ద మనుషులు ఇంత కాలం అబ్బాయికి ఎందుకు సపోర్ట్ చేసారు, అబ్బాయి తరుపున అమ్మాయి పై కేసులు ఎందుకు పెట్టించారు, లొల్లిని ఎందుకు సాగదీశారు.చివరికి రెండు పక్షాల పెద్ద మనుషులు ఊహించని తీర్పుతో. ఓ కుటుంబం అభిప్రాయసేకరణ లేకుండా మోయలేని భారం వేయడాన్ని జీర్ణించుకోలేని ఓపక్షం గగ్గోలు పెడుతోంది
5రోజుల్లో ఖర్చులకోసం 5లక్షలు అంటూ తీర్మానం పై భిన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి
అమ్మాయి తరుపున ఓ రౌడీ షీటర్ అంతా తనై నడిపించడం, ఆ పెద్దమనుషుల తీర్మానం లో అతని సంతకం ఉండడం గమనార్హం



## టెస్లా కంపెనీకి ఫ్లోరిడా
# కోర్టు భారీ జరిమానా

ఎలాన్ మస్క్‌కు చెందిన దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టెస్లాకు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఓ రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లాపై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థలో లోపం వల్లే ఆ ప్రమాదం జరిగినట్లు తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారుగా రూ.1996 కోట్లు) పరిహారం చెల్లించాలని టెస్లాను ఆదేశించింది. వివరాల్లోకి వెళితే ఫ్లోరిడాలోని కీ లార్గో ప్రాంతంలో 2019లో ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటోపైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కిందపడిపోయింది. కారు ఆటోపైలట్ మోడ్‌లోనే ఉండడంతో అతను కిందికి వంగి మొబైల్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే కారు అదుపు తప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న మరో కారును ఢీకొంది.ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో 22 ఏళ్ల యువతి అక్కడిక్కడే మృతి చెందగా,ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు ప్రకటించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థలో లోపం కూడా ఓ కారణమని గుర్తించిన న్యాయస్థానం ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం కారు యజమాని చెల్లించాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అపీల్ చేయనున్నట్లు టెస్లా తెలిపింది.

# కుల్గాంలో ఇద్దరు ఉగ్రవాదులు హతం



**జమ్మూకశ్మీర్ :** జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని అధికారులు తెలిపారు. దక్షిణ కశ్మీర్ జిల్లాలోని అఖల్ వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు నిఘావర్గాల నుంచి సమాచారం అందడంతో భద్రతా దళాలు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత రాత్రిపూట ఈ దాడి ప్రారంభమైంది. ఇరువర్గాల మధ్య శుక్రవారం సాయంత్రం జరిగిన తొలి కాల్పుల తర్వాత, రాత్రికి ఆపరేషన్ నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.
‘కార్డెన్’ను బలోపేతం చేశారు, అదనపు బలగాలను ఆ ప్రాంతానికి తరలించారు. కాల్పులు శనివారం ఉదయం తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని అధికారులు తెలిపారు. హతమైన ఉగ్రవాదుల గుర్తింపు, గ్రూప్ అనుబంధాన్ని ఇంకా నిర్ధారించాల్సి ఉందని, ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు తెలిపారు.

## ఇండోనేషియాలో లెవోటోబి
# లకీ లకీ జ్వాలా విస్ఫోటనం

లెవోటోబి లకీ లకీ జూన్ 18న విస్ఫోటనం చెందినప్పటి నుండి అత్యధిక హెచ్చరిక స్థాయిలో ఉంది. విస్ఫోటనాలు తరచూ జరుగుతుండడం వల్ల మినహాయింపు జోన్‌ను 7 కిమీ. వ్యాసార్థానికి రెట్టించారు. నవంబర్‌లోనే ఇండోనేషియా వేలది మందిని సురక్షిత ప్రదేశానికి తరలించేసింది. ఇండోనేషియా 28కోట్ల మంది జనాభా కలిగిన ద్వీప సమూహం. ఇది తరచూ భూకంపాలకు గురవుతుంటుంది. ఇండోనేషియాలో 120 అగ్నిపర్వతాలున్నాయి. పసిఫిక్ బేసిన్ చుట్టూ గుర్రపు నాడా ఆకారంలో భూకంప దోష రేఖలు%ఔ%‘రింగ్ ఆఫ్ ఫైర్’ వెంట ఉంది.

## టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను
# అందజేసిన మంత్రి బండి సంజయ్

రైతును రారాజును చేయడమే ప్రధాని నరేందర మోడీ లక్ష్మని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండిలో శనివారం నిర్వహించిన సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం%ఔ% రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగా ఎరువుల ధరలు రెట్టింపు అయ్యాయని అన్నారు.
అయినా రైతులపై ఒక్క పైసా అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఎరువులను సరఫరా చేస్తోందని అన్నారు. ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున రైతులకు ఆదా అవుతోందని అన్నారు.
5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్‌కే 90 వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు. మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో వడ్లు, గోధుమలు సహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసిందన్నారు. టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోందన్నారు.
దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందని అన్నారు. ఢిల్లీలో చాలామంది ఎంపిలు ఇదే విషయంపై తనను అడుగుతున్నారని తెలిపారు.
రాబోయే రోజుల్లో పేదలను ఆదుకునేందుకు యత్నిస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, జిల్లా ఉన్నతాధికారులు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్ఎ బొడిగె శోభ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్‌లో చేసిన ప్రసంగాన్ని ఆయన ఆసక్తిగా తిలకించారు.

దిన పత్రిక
తొలి సమయం



## ఆకాంక్షిత జిల్లా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె







**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఆగస్టు 2** అశ్వారావుపేట మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఐదు రోజుల పాటు జరగనున్న ఆకాంక్ష మేళ జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా ఈరోజు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫిలెట్టింగ్ (చేప నుండి ముల్లు వేరు చేయుట)ఫిష్ మనుర్ (చేప ఎరువులు తయారీ)ఫిష్ స్టాక్ (చేప రసం తయారీ) సర్క్యూలేటేడ్ అక్వాకల్చర్ సిస్టమ్ కార్యక్రమాలు గురించి ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్యక్రమాన్ని ఉద్దేశించి చేపల పెంపకం పై ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం అందించే రాయితీలు ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్ర రావు, మత్స్యశాఖ అధికారులు మిడియం మంగరాజు, యం. నాగపావని, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మత్స్య రైతులు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి ఎమ్మెల్యే జారె



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఆగస్టు 2**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని అందించారు అశ్వారావుపేట నియోజకవర్గంలో 5 మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమితులైన సోషల్ మీడియా ఇన్‌చార్జులకు సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్యెల్యే వివరించారు ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలాడిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు
యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో 5 మండలాల ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జ్, లు తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని సన్మానించిన ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.

### రాంపురం సహదేవుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేరు.



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 2** పెబ్బేరు.కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం రాయపర్తి ఆగస్టు 2**రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ మెయింటెనెన్స్ నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్‌లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ప్రారంభించారు.. మాట్లాడుతూ.రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది.
ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు..ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాళ్లలో కూడా శుద్ధి పనులు దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ మరియు మండలం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆగష్టు 6 న జరిగే టి.ఎ. జి.ఎస్ ఆదివాసీ ఇల్లందు మండల మహాసభను జయప్రదం చేయండి

### ఆదివాసీ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలి హక్కుల సాధన కై నినదించాలి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి -టీ ఏ జి ఎస్




**తొలి సమయం, ఇల్లందు.ఆగస్ట్, 02.** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామన ఆదివాసీ దినోత్సవ సభలు జెండా ఆవిష్కరణ లు నిర్వహించాలని అందులో భాగంగా ఆగస్టు 6 న టి ఏ జి ఎస్ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ మహాసభ జరగునున్న సందర్భంగా ఆదివాసీలు అధిక సంఖ్యలో కదిలి రావాలని టి ఏ జి ఎస్ జిల్లా నాయకులు వజ్జా సురేష్, మండల కార్యదర్శి కొడెం బోస్ కోరారు.ప్రపంచ ఆదివాసీ సందర్బంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఏ జి ఎస్ ) ఆధ్వర్యంలో వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలో ఆదివాసీ దినోత్సవ సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆగస్టు 9 ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణకు ఆదివాసీలు నినాదించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ గ్రామంలో ఆదివాసీ ఆకుపచ్చ జెండా రెప రెప లాడాలని కోరారు. ఆదివాసీ మహాసభకు మండలంలో ఉన్న ఆదివాసీలు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో చీమల రమణ,, పెనక రాములమ్మ, వేప నాగలక్ష్మి, చాట్ల సావిత్రి, ఈసం కరుణ, అమల, కౌసల్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సి హెచ్ పి లో పనికోల్పోయిన కార్మికులకు ఉపాది కల్పించాలి.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్ట్, 02.** ఇల్లందు సి హెచ్ పి లో పని కోల్పోయిన కార్మికులకు ఉపాధి కల్పించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ యు)రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దిన్,తెలంగాణ ప్రగతిశీల ఆటో%ఉ% మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.
శనివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం ఇల్లందు ఏరియా కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.బొగ్గు నాణ్యత లేదనే పేరుతో కేఓసి నుండి బొగ్గురవాణ నిలిపివేయడంతో ట్రాన్స్పోర్ట్,రైల్వే వ్యాగిన్లు ఆగిపోవడంతో వీటిపై ఆధారపడిన కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కార్మికులందరికీ ఉపాధి కల్పించే విధంగా సిహెచ్పిని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు,ఆర్ టీ ఏ పెంచినటువంటి లైసెన్స్ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులందరినీ పర్మనెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆటో,మోటార్,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఐఎఫ్టియు ఇల్లెందుఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి డి.మోహన్ రావు,నాయకులు కొండపల్లి శ్రీనివాస్,నరాటి వెంకటేశ్వర్లు,ఆదేర్ల అంజయ్య,తొగర సామెల్, రామిశెట్టి నరసింహారావు,డి. నూనెశ్వరరావు,ఎ. మహేందర్,బి.లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా యు ఎస్ పి సి

### ధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా టిపిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు భాగ్య రావు. మండల అధ్యక్షులు బి వెంకట్ రామ్.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 02.**రాష్ట్రంలో విద్యారంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి నిరంతరం పోరాడుతున్నది. ఐక్య ఉద్యమాలతో పోరాడి అనేక సమస్యలు సాధించుకుకున్నా చరిత్ర ఉంది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అనంతరం గత పాలకులు నియంతృత్వ విధానం వల్ల ఐక్య ఉద్యమాలు నిర్వీర్యమైనవి. పి ఆర్ సి, బదిలీలు, ప్రమోషన్ల, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు స్థానికతను గుర్తించి ఇవ్వాలని యూఎస్పిఎస్ కోరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు పెండింగ్ డీఏలను పరిష్కరిస్తామని గౌరవ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినారు. ఉద్యమాలకు ప్రాధాన్యతఇవ్వకుండా కాలయాపన చేశారు సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల యూఎస్పిసి 3 దఫాలుగా ప్రభుత్వానికి తెలియచేయాలని నిర్ణయించుకున్నది . గత నెల 24 నా మండల ఎం ఆర్ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆగస్టు 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు యూఎస్పిసి పిలుపు ఇచ్చింది. ధర్నా పోస్టర్ను ఆవిష్కరిస్తున్న జిల్లా టిపిటిఎఫ్ కార్యదర్శి గుగులోతు భాగ్య రావు , టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి వెంకటరా%శీ% ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు , దత్తం, శివ, డీబీకే పూర్ణిమ , కాయం లక్ష్మీనారాయణ , బి రాములు , ఈ శంకర్ గారు,కే వెంకటేశ్వర్లు టీఎస్ యుటిఎఫ్, పి జయరాజు , యుటిఎఫ్, జె శ్రీను , యుటిఎఫ్ మొదలైన వారు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 03 ఆగష్టు 2025

# జిల్లా కలెక్టర్, తహసిల్దార్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ ఓనర్ .

### యథేచ్ఛగా ఫ్యాక్టరీ సామాన్లు తీసుకుని వచ్చి శివలింగాపురం సాయిరాం ఫంక్షన్ హాల్ లో దింపుతున్నారు.



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆగస్టు 2**శివలింగాపురం గ్రామంలో ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ పెట్టవద్దంటూ జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ కి శివలింగాపురం గ్రామస్తులు ప్యాక్టరీ వద్దంటూ దీని వలన క్యాన్సర్, ఉదర సంబంధిత వ్యాధులు, గుండె సంబంధిత రోగాలు వచ్చే అవకాశం ఉందని,ప్రమాదకరమైన రసాయన వ్యర్థ పదార్థాలను ప్రభావం చేస్తుందని దీనివలన గ్రామాల ప్రజలు ఆనారోగ్యల బారిన పడి ప్రమాదం ఉందని గ్రామస్థులు ముక్త కంఠంతో జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, మణుగూరు తహసిల్దార్ సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో ఉన్న సామాన్లు తీసివేయాలని అధికారులు చెప్పినారు.ఐన కావాలని ఈ రోజు 02బి08బి2025 నా సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో సామాన్లు పోక్లైన్ ద్వారా సామాన్లు దింపుతున్నారని,కావున తహసిల్దార్, జిల్లా కలెక్టర్ స్పందించాలని సామాన్లు వెంటనే వెనక్కు పంపి ,సీల్ చేయాలని గ్రామస్తులు, మరియు సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 2**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్ సుపరీ%శీ%టెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు , ఏ.ఎస్పీ .విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు,జిల్లాలోని డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మా స్థలాల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు



### రజకుల ఇళ్ల స్థలాల భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 2** కొత్తగూడెం గత కొన్నేళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ నిలువ నీడ కోసం ప్రభుత్వాలతో పోరాడి గెలుచుకున్న రజకుల ఇళ్ల స్థలాలను కొంతమంది భూకబ్జాదారులు యధేచ్చగా ఆక్రమించుకుని రాజ్యమేలుతున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోగుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలువురు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం సర్వే నంబర్ 137/1 లోని రజకుల స్థలాలలో కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1986లో ప్రభుత్వం రజకుల కోసం 5 ఎకరాల 20 కుంటల భూమి కేటాయించగా కొందరు ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నామని, అది ప్రభుత్వ భూమిని గతంలో మండల తహసిల్దారు అందులో ఇల్లు నిర్మించుకోవడానికి వీల్లేదని చెప్పి పంచాయతీ కార్యదర్శి విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇస్తే రజకులంతా ఏకమై హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నామని తెలిపారు. సదరు హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంటి పన్నులు చెల్లిస్తూ కరెంటు కోసం అనుమతి తెచ్చి కరెంటు కూడా సప్లై తీసుకున్నామని, అక్కడ నివాసం ఉంటున్న పలువురు రజకులకు ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. కానీ రజకులు పట్ల చుంచుపల్లి మండల తాసిల్దార్ కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ రజకులు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు కూడా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ రజకులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు బాపనపల్లి సత్యవతి, నిమ్మటూరి మోహనరావు, చిదిమల్ల రాజశేఖర్, కనతాల శ్రీన, ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన ఎస్ కే సాబీర్ పాషా కి ఘన సన్మానం.

## ఇల్లందు డివిజన్ సమితి.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 02.**భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన ఎస్ కె సాబీర్ పాషా ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన ఏఐవైఎఫ్ ఇల్లందు డివిజన్ సమితి సభ్యులు ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉమ్మగాని హరీష్,ఇల్లందు పట్టణ మండల కార్యదర్శులు ఈర్ల రవి ,జగ్గని అనిల్ కుమార్ యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ యాకేష్, నాయకులు ప్రశాంత్,క్రాంతి తదితరులు ఉన్నారు

# వన సంపాదను పెంపొందిచు కోవాలి



**తొలి సమయం :ఇనుగుర్తి ఆగష్టు, 02:**ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో శనివారం రోజున పాఠశాల ఆవరణంలో ప్రధానోపాధ్యాయురాలు గంజి అర్చన రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న మూడవ తరగతి విద్యార్థిని భారీ శివాక్షతో మొక్కలు నాటించారు ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు ఒక మొక్క నాటాలని అదేవిధంగా మనకు అందుబాటులో ఉన్న ఫలాల విత్తనాలు అడవిలో చల్లాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు ఆ విత్తనాలు మొలకెత్తి వృక్షాలుగా మారుతాయని వాటి నుంచి వచ్చే ఫలాలు అడవి ప్రాణులకు పరోక్షంగా ఆహారం అందించిన వాళ్ళం అవుతామని సూచించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, కుంచాల నిర్మల, మద్దెల నీరజ, యనమల్ల అనిత ,కొణతం స్వప్న, తోట అనిత ,బోళ్ళ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా



**తొలి సమయం నరసింహులపేట : ఆగస్టు 2** గ్రామంలో ని ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో రెండవ సారి తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యానిర్వహాణాధి కారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చక్కెర పొంగిలి, దద్దోజనం, పులిహోరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి , స్వామి వారి మూలవిరాట్ , అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో, తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్యులు , భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలోపడకేసిన పారిశుధ్యం

### గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఆగస్టు 2**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో గరిపేట గ్రామం లో పారిశుద్ధ్య పరిస్థితి పూర్తిగా క్షీణించింది. ఎక్కడ చెత్త ఉంటే అక్కడే డంపింగ్ యార్డులుగా మారిపోయాయి. గతంలో గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలంలో ఇంటింటికీ ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరించడం జరుగుతుండగా, ప్రస్తుతం సర్పంచ్ పదవి కాలం ముగిసిన కారణంగా పారిశుధ్యం పూర్తిగా అదుపుతప్పింది.

ఆరు నెలలుగా పంచాయతీ ట్రాక్టర్ రిపేరు కానుండగా
ప్రస్తుతం గ్రామస్తులే ఇప్పుడు స్వయంగా చెత్తను తొలగించుకునే పరిస్థితి ఏర్పడింది. అధికారులు మరియు ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రజల,సమస్యలు ముదిరిపోయాయి. ప్రధానంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు.
ఈ నేపథ్యంలో ప్రతి గ్రామపంచాయతీకి తగిన నిధులు కేటాయించి, కరెంట్ బల్బులు, బ్లీచింగ్ పౌడర్ వంటి అవసరాలను తీర్చాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు. పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు కోరుతున్నారు

## 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేద్దాం

### తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్



**తొలి సమయం వనపర్తి ఆగస్టు 2** ఈరోజు తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ విజయేంద్ర సాగర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఎన్నికల వాగ్దానంలో కామారెడ్డి డిక్లరేషన్లు వాగ్దానం చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పాటు అయిన కాలయాపన చేస్తూ బిసి డిక్లరేషన్ ప్రకటించకపోవడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ ఎన్నికల్లో ప్రకటించిన హామీని వెంటనే అమలు పరచాలని బహుజన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేస్తూ బీసీ సమాజాన్ని చైతన్యపరిచారు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా రైల్ రోకో నిర్వహిస్తామని ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం నిర్వహించి 42 శాతం రిజర్వేషన్ ఆమోదం పొందడం జరిగింది ఈ ఆర్డినెన్స్ గవర్నర్ గారికి పంపడం గవర్నర్ గారు న్యాయ సలహాలు తీసుకుంటామని బీసీ ఆర్డినెన్స్ పతులను రాష్ట్రపతి కార్యాలయానికి పంపడం తో వెంటనే 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద 72 గంటల నిరాహార దీక్ష తేదీ 4 5 6 7 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ నిరాహార దీక్షను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు వనపర్తి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని దీక్షకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు కే అనిషా శ్రీనివాసులు సాగర్ తెలంగాణ జాగృతి నాయకులు సయ్యద్ కలాం పాషా వెంకటేష్ విజయ్ ముదిరాజ్ సర్దార్ బేగ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో టీడీపీని అణగదొక్కాలన్న బిఆర్ఎస్ ప్రయత్నాలు సాగవు

### బిఆర్ఎస్ పై టీడీపీ నేత కనుకుంట్ల కుమార్ ఆగ్రహం



**తొలిసమయం, కొత్తగూడెం ఆగస్టు 02 :** మాజీ సీఎం కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పనికట్టుకొని బనకచర్లను ముందు ఉంచి ప్రాంతీయ విబేధాలు సృష్టించి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఎదగకుండా ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో టీడీపీ కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్, బీసీ నేత కనుకుంట్ల కుమార్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు, గ్రామస్థాయి నుంచి సమావేశలు ఏర్పాటు చేసి బిఆర్ఎస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను, స్వార్థంతో చేసే మోసపూరిత ప్రసంగాలని, ప్రజలకు వివరించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతేగాక బనకచర్లపై రెండు రాష్ట్రల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి నిర్ణయం విలువరించి తరువాత ఎవరికీ అందవలిసిన వాటా వారికీ రాని నాడు మాట్లాడాలి తప్ప ప్రతి రోజు చెప్పిన అంశం మీద పలుమార్లు అబద్ధం ఆడడం కెసిఆర్ కుటుంబనికి అలవాటుగా మారిందని ఆరోపించారు. ఆనాడు తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా ప్లేకార్డు ప్రదర్శన చేసిన వ్యక్తులు మిత్రులు అయ్యారని, కెసిఆర్ కు టికెట్ ఇచ్చి గతంలో తెరాసకి ఓట్లు వేయించిన పార్టీ శత్రువు అయిందన్నారు. మహబూబ్ నగర్ ఎంపీగా కెసిఆర్ కు తెలుగుదేశం పార్టీ ఓట్లు వెయ్యడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో అన్ని స్థాయి నాయకులు బిఆర్ఎస్ నాయకుల మోసాలను ప్రజలకు వివరిచాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చుంచుపల్లి మండల కన్వీనర్ మన్నేపల్లి కోటయ్య, సుజాతానగర్ మండల కన్వీనర్, ఎండీ అక్బర్ పాషా, కొత్తగూడెం పట్టణ నాయకులు బాసీత్ ఖాన్, విజయ్, వేణు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

### పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం

### సేవ కార్యక్రమలు చేసేందుకు

### మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది

### డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్



**తొలిసమయం నర్సంపేట** వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ %-% 6 లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల కు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...మా విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల గౌరవం పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్ సి సి లో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడేట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి .

### రండి కదలి రండి చేయి చేయి కలుపుదాం.

### ఆర్యవైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేద్దాం

### ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు.



**తొలి సమయం తొర్రూరు ఆగస్టు 2** నేడు హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగు ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సమావేశానికి సూర్యాపేట జిల్లా నుండి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జిల్లా నుండి అన్ని మండలాల ఆర్యవైశ్య సోదరులు కదం తొక్కుతూ చేయి చేయి కలుపుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు వెళుతున్న ఆర్యవైశ్య నాయకుల పోరాట పటిమకు మద్దతిస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య సోదరులందరూ హాజరై రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అన్నారు. ఓబీసీలో అత్యధికంగా 15% ఉన్న ఆర్యవైశ్యులు ఐదు శాతం మంది ఉన్నారు. రాజకీయాలలో వెనుకబడి ఉన్న మనం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఆర్యవైశ్య సత్తా చాటాలని ప్రభుత్వం నుండి మనకు రావలసిన వాటాను మనం పొందేటందుకు పోరాటం చేయాలని రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ముందుకు వచ్చి పోరాడాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు రాజా, కార్యదర్శి నూనె నాగన్న, ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య,మహంకాళి సోమయ్య, మహంకాళి ప్రణీత్, బ్రహ్మదేవర బిక్షం, బ్రహ్మదేవర శ్రీనివాస్, మాడుగుల శంకర్, తోట సురేష్, నోముల పాపారావు, శ్రీరామ్ రామ్ కుమార్, మహంకాళి , సూర్యనారాయణ, మహంకాళి రమేష్, నోముల మహేష్ ధారం మోహన్, అజయ్ వీరేశం మరెందరో ముఖ్య నాయకులు పాల్గొనే సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాను.

### ప్రాథమిక ,ఉన్నత, పాఠశాలలో బాలికలకు

# మూత్రశాలలు మరుగుదొడ్ల కొరత

**తొలి సమయం దంతాలపల్లి ఆగస్టు 02 2025:** తెలంగాణ రాష్ట్రంలో 13,700 గ్రామ పంచాయతీలు మరియు 36,700 అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సౌకర్యాల కల్పనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ .

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పేద విద్యార్థినుల పారిశుద్ధ్య అవసరాలను తీర్చే సమయం లేదా అని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రశ్నించింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు, శానిటరీ నాప్‌కిన్లు మార్చుకునే గదులు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని బీఎస్పీ పేర్కొంది.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ-=జు+ూ%), 2005 కింద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,700 గ్రామ పంచాయతీలలో (36,000 అంగన్‌వాడీ కేంద్రాలతో సహా) మరియు ప్రతి ప్రభుత్వ/ప్రభుత్వేతర పాఠశాలలో తప్పనిసరిగా మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ, మహబూబాబాద్ జిల్లా యూనిట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ఆడబిడ్డలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని బీఎస్పీ నొక్కి చెప్పింది. ఈ చర్యలు విద్యార్థుల ఆరోగ్యాన్ని, విద్యను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తాయని పార్టీ తెలిపింది. ఈ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని కోరింది.



## భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 2** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి ఆయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు..



# రైతులకు చట్టాలను చుట్టాలు చెయ్యడమే లక్ష్యం.


### భూ భారతి రూపకర్త భూమి సునీల్ రెడ్డి


**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 02.** సాగు న్యాయ యాత్రలో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో భూ సమస్యలు మరియు పంట సాగు విధానాలపై రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూ భారతి రూపకర్త భూమి సునీల్ రెడ్డి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి ,లీఫ్ సంస్థ ప్రతినిధులు గున్నా రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల రైతాంగం పలు సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. వారు ఆ దరఖాస్తులను పరిశీలించి భూ రికార్డులు, భూ భారతి చట్టం పై పూర్తిగా అవగాహన కల్పించారు. రైతన్నలకు ఉపయోగపడే అనేక చట్టాలు ఉన్నాయని వాటన్నిటికీ తెలుసుకొని మనం వినియోగించుకోవాలని, రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే నా లక్ష్యమని అన్నారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాల పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలని ఇక్కడ 1/70 యాక్ట్ తో ఉందని దీంతో రైతులకు భూమి పట్టాల రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యకు ఎలాగైనా పరిష్కారం చూపాలని కోరారు. అంతేకాకుండా కనీసం రైతు బీమా, రైతు భరోసా, రుణమాఫీ ఈ మూడింటికి వర్తించే విధంగా సర్కులర్ జారీ చేయాలని వారిని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ నాగరాజు, ఎ ఎం సి చైర్మన్ రాంబాబు, వైస్ చైర్మన్ బిచ్చ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు , వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారామరెడ్డి, కసనబోయిన శ్రీనివాస్, తెల్లం బిక్షం,మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ ఎంపీపీ కిషన్ నాయక్, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, లక్ష్మి, నిర్మల, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, బరిగెల ఉపేందర్, చెరుకుపల్లి నరసయ్య, మంగీలాల్, తొట్టి కృష్ణ, పోలేబోయిన వెంకటేశ్వర్లు, బోడ రమేష్, నాగరాజు, పగడాల శ్రీను, పోతుగంటి సుమన్, నాయిని శ్రీనివాస్ రెడ్డి,తొట్టి అశోక్,గుర్రం అన్నపూర్ణ, కళావతి, వ్యవసాయ శాఖ అధికారులు తేజస్వీ, ఫయాజ్, అఖిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సైనసైటిస్‌కు స్వస్తి

వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.






సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో ప్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాధపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్దాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.


# చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?

పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు.



యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

# నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.